క్లుప్తంగా

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

నేరడిగొండ: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పటేల్ కేఎన్ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.సూర్యనారాయణ అన్నారు. స్వచ్ఛత పక్వాడాలో భాగంగా ఎన్‌హెచ్ఏఐ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 15వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్‌చార్జి కె.రామ్ మోహన్ రెడ్డి, టోల్ ఇన్‌చార్జి పూసపత్రి వినేష్, పెట్రోలింగ్, అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం


పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బోథ్: మండలంలోని పొచ్చర జలపాతం వద్ద ఇచ్చోడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1978వ సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల రోజుల్లోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎస్పీ గోద్రు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఏజీఎం నారాయణ, రిటైర్డ్ మేనేజర్ అడెల్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిహారం అందజేత

ఆదిలాబాద్‌టౌన్: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన చాందా(టి) గ్రామానికి చెందిన బండారి సాయి కిరణ్ భార్య బండారి సుష్మాకు ఎమ్మెల్యే జోగు రామన్న నష్టపరిహారం అందజేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కు అందించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్, అధికారులు, ఉద్యోగులు డిగంబర్ షాహనే, ఆదిలాబాద్ రూరల్ ఏడీఈ రంగు మహేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

'మద్దతు ధర ప్రకటించే వరకు పోరాటం'


మాట్లాడుతున్న సిర్ర దేవేందర్

ఇచ్చోడ: పత్తికి రూ. 15 వేలు మద్దతు ధర ప్రకటించే వరకూ పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. ఆదివారం ఇచ్చోడలో రైతులతో కలిసి మాట్లాడారు. జిల్లాలో అధికంగా కురిసిన కురిసిన వర్షాలతో చాలా మంది రైతులు నష్టపోయారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి పత్తికి మద్దతు ధర ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి


మొక్కలు నాటుతున్న నాయకులు

నేరడిగొండ: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొయ్యాడి గంగయ్య నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా ఆదివారం ఇచ్చిన తేనేటి విందుకు హాజరయ్యారు. తేనీటి విందుకు హాజరైన బీఆర్ఎస్ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ దావుల భోజన్న, మండల కన్వీనర్ శివారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్, ఏఎంసీ డైరెక్టర్ కుంట కిరణ్‌కుమార్ రెడ్డి, నానక్ సింగ్, చంద్రశేఖర్ యాదవ్, గడ్డం భీంరెడ్డి, వీడీసీ చైర్మన్ నవీన్, కరణ్ సింగ్ పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ఎదులాపురం: బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బంగారిగూడకాలనీలో నిరుపేద చిన్నారులకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు ఎండీ ముజాహిద్, సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షుడు పాలకొండ శ్రీకాంత్, ఆసిఫ్, వర్ష పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ఎదులాపురం: జైనథ్ మండలం కూర ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న పోరెడ్డి అశోక్, వసుధ దంపతులు ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లోని తన నివాసంలో సొంత నిధులతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసుల ప్రతాప్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రాణాలతో చెలగాటం

- బెంగాలీ ఆర్ఎంపీల నయా దందా
- హైడోస్ వైద్యం, సొంతంగానే మెడికల్ షాపులు
- పట్టించుకోని అధికారులు



బేల: పల్లెల్లో బెంగాలీ ఆర్ఎంపీలు దందా జోరుగా సాగుతుంది. హైడోస్ ఇంజక్షన్స్ వేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అంతేకాకుండా ఎలాంటి అనుమతి లేకుండా సొంతగా మెడికల్ షాప్ నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్నా.. వైద్య ఆరోగ్యశాఖ, పోలీసులు కనీసం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్ర ప్రాంతం నుంచి బెంగాలీ ఆర్ఎంపీలు మండలానికి పదుల సంఖ్యలో వలస వచ్చారు. గతంలో దహెగాం, సోన్‌కాస్ గ్రామాల్లో బెంగాలీ ఆర్ఎంపీలు ఒక్కొక్కరూ మాత్రమే ఉండేవారు. ఆరు నెలల నుంచి బెంగాలీ ఆర్ఎంపీలు మహారాష్ట్రలోని చంద్రపూర్, పాంఢ్రకవడ, వణీ, తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చారు. వీరంతా మండలంలోని బెదోడ, గూడ, మాంగ్రుడ్, పోనాల, మశాల(బి), సిర్సన్న, బాది, చంపెల్లి, చప్రాల గ్రామాల్లో ఉంటున్నారు. చిన్న గదులను అద్దెకు తీసుకుని, ఎటువంటి అనుమతులు లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారు. ట్యాబ్‌లెట్స్, ఇంజక్షన్‌లు, స్టెరాయిడ్స్‌లు, గ్లూకోజ్‌లతో ఇష్టారాజ్యంగా వైద్యం చేస్తూ అందినంతా దండుకుంటున్నారు. ఏమైనా వైద్యం వికటిస్తే వెంటనే ఖాళీ చేసి పారిపోతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

వారివే మెడికల్ షాపులు..

బెంగాలీ ఆర్ఎంపీలు ఇష్టారాజ్యంగా రోగులకు వైద్యం చేస్తూ, వారి వద్ద మాత్రలు, మందులను రోగులకు అంటగడుతున్నారు. గ్రామాల్లో బ్రాండెడ్, జనరిక్ మందులను గుర్తించే పరిస్థితి ఉండదు. దీంతో మహారాష్ట్రలోని వణీ, చంద్రపూర్, యావత్‌మాల్ ప్రాంతాల జనరిక్ మందులు తీసుకువచ్చి, రోగులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. ఈవిషయంపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రాథోడ్ నరేందర్‌ను ఫోన్‌లో సంప్రదించగా.. అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హైడోస్ వైద్యం ఇలా..

- గజ్జికి స్థానిక ఆర్ఎంపీలు సాధారణంగా మాత్రలు, మందులు ఇస్తారు. తగ్గకపోతే అవసరమైతే ఇంజక్షన్‌లు ఇస్తారు. లేదంటే ఆసుపత్రికి రెఫర్ చేస్తారు. కానీ బెంగాలీ ఆర్ఎంపీలు ఎటువంటి అర్హత సర్టిఫికెట్ లేకున్నా.. హైడోస్ ఇజెక్షన్ ఇస్తున్నారు. ఈచికిత్సకు రూ. వేయి నుంచి రూ.2వేలు గుంజుతున్నారు.
- ఫైల్స్‌కు ఏకంగా ఆపరేషన్‌లు సైతం చేస్తున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.12వేల నుంచి రూ.25 వేలు తీసుకుంటున్నారు.
- హైడ్రోసిల్‌కు సైతం సిరంజితో నీళ్ల తీసి ఆపరేషన్ చేస్తున్నారు. ఒక్కొక్కరి రూ. 10వేల నుంచి రూ.15 వేల వరకు దండుకుంటున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. కాలువను మూసేశారు..



బోథ్: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం వద్ద వంతెన కింద ఉండే నీటి కాలువలను మూసివేశారు. కరత్వాడ ప్రాజెక్టు నుంచి కుడి కాలువ ద్వారా వచ్చే నీరు పిల్ల కాలువల ద్వారా పొలాలకు చేరుతుంది. ఈ కాలువలను కొంతమంది మూసివేయడం చర్చనీయాంశంగా మారింది. పిల్లకాలువను తిరిగి తవ్వించాలని రైతులు కోరుతున్నారు.

– సంబంధిత అధికారి: జాదవ్ ప్రకాష్, ఏఈఈ, నీటిపారుదల శాఖ, ఫోన్: 83740 63166

భీమా కోరేగావ్ స్ఫూర్తితో పోరాడుదాం


శౌర్యదివస్‌లో పాల్గొన్న నాయకులు


నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

ఇంద్రవెల్లి: దళితుల హక్కుల కోసం భీమా కోరేగావ్ స్ఫూర్తితో పోరాడాలని దళిత సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్, భీం ఆర్మీ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివస్ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, మాజీ ఎంపీ గోడం నగేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో భీం ఆర్మీ ఖానాపూర్ అధ్యక్షుడు పరత్‌వాగ్ దత్త, సర్కలే శివాజీ, సావంత్ లహుదాస్, వాగ్మరే కామరాజ్, కాంబ్లే ఉత్తం, సూర్యవంశీ ఉత్తం, సోన్‌కాంబ్లే మనోహర్, దుండే సంతోష్, భారత్ పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంలోని బుద్ధ విహార్‌లో భీమా కోరేగావ్ దివస్‌ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోఖండే చంద్రశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చాల్కుర్ సునీల్, కొరైళ్ల మహేందర్, రుక్మాబాయి, నిర్మల, మాయా పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి రమేష్, జిల్లా కార్యదర్శి మీర్జా, జిల్లా మహిళా కన్వీనర్ ప్రేమకళ, మెస్రం మీనా ఛాయా, సులోచన, కమల పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివస్‌ను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రమోద్‌రెడ్డి, దత్తా నిక్కమ్, ఫైజుల్లాఖాన్, కాంబ్లే రాహుల్, మిలింద్, దీపక్, అజయ్, ప్రదీప్, సంతోష్ పాల్గొన్నారు.

పంటల రక్షణకు 'మంచె'



సిరికొండ: అడవి జంతువుల నుంచి పంటను రక్షించేందుకు రైతులు వినూత్న పద్ధతులు పాటిస్తున్నారు. పంట చేను వద్ద రాత్రి పూట కాపలా ఉండేందుకు మంచె ఏర్పాటు చేసుకొని పంటలు కాపాడుకుంటున్నారు. మండలంలోని తిమ్మాపూర్ శివారులో ఓ రైతు అనువైన మంచె నిర్మించుకున్నాడు.

అన్నదానం

కైలాస్‌నగర్: నిరుపేదల ఆకలిని తీర్చేందుకు సంగెం చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని ట్రస్ట్ చైర్మన సంగెం సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం సమీపంలో నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మహేందర్ రెడ్డి, సలీమ్, సుభాష్, రాజయ్య, గణేష్ కుమార్, లఖన్ పాల్గొన్నారు

ఘనంగా న్యూఇయర్ వేడుకలు


ఇంద్రవెల్లి: పూజలు చేస్తున్న భక్తులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. డీజే పాటలకు డ్యాన్స్ చేసి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేస్లాపూర్ నాగోబా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని సీఆర్ఆర్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను పట్టణంలోని కేఆర్‌కే కాలనీ వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేశ్, ఉపాధ్యాయులు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండల వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు, వివిధ సంఘాల నాయకులు కేక్‌కట్ చేశారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మహిళా సభ్యులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

జైనథ్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నకు జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, ఇతర నాయకులు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేశారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సర్సన్ లింగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇచ్చోడ: జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, మాజీ ఎంపీ గోడం నగేష్‌ను ఆదివారం కోకస్‌మన్నూర్ గ్రామస్తులు జిల్లా కేంద్రలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నరాల శ్రీనివాస్, కాంట్లి రమణయ్య, షాదుల్ల, ముస్తాఫా, సుభాష్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

తలమడుగు: జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మిరాజేశ్వర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే జోగు రామన్నను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో మండల కన్వీనర్ రాజేశ్వర్, బాబాన్న, ప్రకాష్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక


బోథ్: మాట్లాడుతున్న నాయకులు

బోథ్: మండల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయిని గంగాధర్, ఉపాధ్యక్షుడిగా మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చందు, ఇప్ప శంకర్, కోశాధికారిగా ఆరేపల్లి రాజేశ్వర్, గంగాధర్‌లను ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి గంగుల రాజు పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల కార్యవర్గం..

తాంసి: మండల కేంద్రంలో ఆదివారం ఫొటో, వీడియో గ్రాఫర్ల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చింతలపెల్లి నరోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంతోష్, కోశాధికారిగా కిరణ్, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు శ్రీనివాస్, ప్రవీణ్, అరవింద్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల..

బేల: మండల కేంద్రంలోని శ్రీరామాలయం కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం మండల విశ్వబ్రాహ్మణుల కార్యవర్గాన్ని సంఘం జిల్లా ఎన్నికల కన్వీనర్‌లు పడకంటి కిష్టయ్య, సంతోష్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాడేవార్ దీపక్, ప్రధాన కార్యదర్శిగా కన్నజీ మహేందర్, గౌరవ అధ్యక్షుడిగా బోగాజి సాగర్, ఉపాధ్యక్షుడిగా ఎల్చల్‌వార్ గణేష్, కోశాధికారిగా రుద్రాజీ గణేష్, సహాయ కార్యదర్శిగా దుర్శెట్టి అభయ్, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు హన్మండ్లు, మిసాల స్వామి, శ్రీపాద విజయ్, దుర్శెట్టి రమేష్, కొత్తపెల్లి దశరథ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్


మాట్లాడుతున్న పాయల్ శంకర్

బేల: బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గోవర్ధన్ గార్డెన్‌లో బేల, జైనథ్ మండలాల బూత్‌స్థాయి అధ్యక్షుడు, శక్తి కేంద్రాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో మోసపోయిన ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, సబ్సిడీ రుణాలు, తదితర వైఫల్యాలపై ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. సమావేశంలో నాయకులు సుహాసిని రెడ్డి, గంగారెడ్డి, విలాస్‌రెడ్డి, ముకుంద్‌రావు, ఠాక్రే మురళీధర్, విజయ్ బోయర్, దత్తా నిక్కమ్, రాందాస్, పోత్రాజ్ నవీన్, బర్కాడే రాము పాల్గొన్నారు.

క్రీడాకారులకు కొదువ లేదు


క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న నాయకులు

నేరడిగొండ: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు కొదువ లేదని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. సంక్రాంతి పండుగా సందర్భంగా మండలంలోని బంధంరేగడి గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నానాక్ సింగ్, సర్పంచ్ గులాబ్ సింగ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

తలమడుగు: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా నెహ్రూ యువజన శాఖ అధికారి సుశీల్ అన్నారు. ఆదివారం మండలంలోని కుచులాపూర్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓడిన వారు నిరాశ చెందకుండా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభ, .గ్రామస్తులు, దేవురావు, వెంకన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో సిరికొండ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం మాజీ సర్పంచ్ ఓరగంటి పెంటన్న ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో షేక్ రంజాన్, బషీర్, ఎగ్గిడి మాల్లారెడ్డి, లతీఫ్, సాయిని స్వామి, క్రీడాకారులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

కైలాస్‌నగర్: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్‌లోని బుద్ధవిహార్‌లో నిర్వహించిన భీమా కోరేగావ్ శౌర్య దివస్ కార్యక్రమానికి హాజరయ్యారు. 1818లో జరిగిన యుద్ధంలో అమరులైన వీరుల స్థూపాన్ని ఆవిష్కరించి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. అంబేద్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ప్రజ్ఞాకుమార్, సుదర్శన్, శైలేందర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఆదిలాబాద్‌టౌన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎస్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాదవ్ అశోక్ కుమార్, మూగ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.రవీంద్ర, చంద్రశేఖర్, శివప్రసాద్, రమేష్, ప్రేమ్‌దాస్, మల్లేష్, ధర్మేందర్, అశోక్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ..

పీఆర్టీయూ సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జోగు రామన్న ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి కుడాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్..

టీఎస్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జోగు రామన్న ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎంఏ జావిద్, ప్రధాన కార్యదర్శి ఎంఏ కలీమ్, రాష్ట్ర కోఆర్డినేటర్లు శౌకత్ అలీ, వసేయ్, శాకిర్ అలీ, సిద్ధి అజీమ్ పాల్గొన్నారు.

బస్ సర్వీస్ ప్రారంభం

ఆదిలాబాద్: ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సూపర్ లగ్జరీ బస్ సర్వీసును ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.40 లక్షలతో నూతన బస్ సర్వీస్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం సురేష్ చౌహాన్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డీఎం కల్పన, ఎంఎఫ్ రాజేందర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్, అకౌంటెంట్ మోహన్, రిజర్వేషన్ ఇన్‌చార్జి సయ్యద్ అహ్మద్ హుస్సేన్, జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, కౌన్సిలర్ కలాల శ్రీనివాస్ పాల్గొన్నారు.


బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

హరిత శోభితం


మోసంబి పండ్లు చూపిస్తున్న వినోద్ రెడ్డి

తాంసి: మండలంలోని జామిడి గ్రామానికి చెందిన బద్దం వినోద్ రెడ్డి ఇంటి చుట్టూ ఉన్న అర ఎకరంలో వివిధ రకాల మొక్కలు పెంచుతున్నాడు. పండ్ల మొక్కలతో పాటు కూరగాయలు పండిస్తున్నాడు. ఇంటి పరిసరాల్లో అడుగు పెట్టగానే పచ్చదనం ఆకట్టుకుంటుంది.


ఇంటి ఆవరణలో పెంచుతున్న పండ్ల మొక్కలు